


## సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను.. త్వరగా ప్రారంభించండి

- పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య
- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శికి వినతి


# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 172
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
ఏప్రిల్ 05, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




వివరాలు2లో..

# రేషన్ షాపుల్లో.. ఫ్లెక్సీ వార్

## కాంగ్రెస్ V/s బీజేపీ

సన్నబియ్యం పథకం రెండు పార్టీల మధ్య క్రెడిట్ వార్ గా మారుతోంది. ఈ పథకం తమదంటే తమదంటూ కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు బాహాబాహికి దిగుతున్నాయి. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని, ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనంటూ కాంగ్రెస్ పార్టీ వర్గాలు గొప్పగా చెప్పకొంటుండగా సన్నబియ్యం పథకంలోని మెజార్టీ ఖర్చును కేంద్రమే భరిస్తోందంటూ బీజేపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. ఒక్కో కిలోకు కేంద్రం రూ.40లు చెల్లిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వంపై పడే భారం కేవలం రూ.10 మాత్రమే అంటున్నారు. ఖర్చులో సింహభాగం కేంద్రమే భరిస్తున్నందున్న ప్రతి రేషన్ దుకాణం ఎదుట ప్రధాని మోదీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే రెండు పార్టీల కార్యకర్తల మధ్య అగ్గి రాజేస్తోంది. శనివారం నగరంలోని 27వ డివిజన్ గోవిందరాజుల గుట్ట ప్రాంతంలో జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో రెండు పార్టీలు బాహాబాహికి దిగారు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ కయ్యానికి కాలు దువ్వారు. పరిస్థితి చేయి దాటిపోతుందని గ్రహించిన పోలీసులు రంగప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంతింపజేశారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి



- సన్న బియ్యం క్రెడిట్ తమదే అంటున్న రెండు పార్టీలు
- మోదీ ఫ్లెక్సీ పెట్టాలంటూ బీజేపీ శ్రేణుల డిమాండ్
- గోవిందరాజుల గుట్ట ప్రాంతంలో బాహాబాహి
- పోలీసుల రంగప్రవేశంతో శాంతించిన నేతలు



## కమిషనరేట్‌లో జగ్జీవన్ రామ్ జయంతి

- పూలమాల వేసి నివాళులర్పించిన సీపీ సన్ ప్రీత్ సింగ్

8లో..



## శ్రామిక నేత బాబు జగ్జీవన్ రామ్

- ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి




# రేషన్ షాపుల్లో.. ఫ్లెక్సీ వార్

- కాంగ్రెస్ V/s బీజేపీ
- సన్న బియ్యం క్రెడిట్ తమదే అంటున్న రెండు పార్టీలు
- మోదీ ఫ్లెక్సీ పెట్టాలంటూ బీజేపీ శ్రేణుల డిమాండ్
- గోవిందరాజుల గుట్ట ప్రాంతంలో బాహాబాహి



**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** సన్నబియ్యం పథకం కాంగ్రెస్, బీజేపీల మధ్య చిచ్చు పెడుతోంది. రెండు పార్టీల నడుమ బాహాబాహికి కారణమవుతోంది. ఒకరిపై ఒకరు బహిరంగంగా దూషణలకు దిగుతున్నారు. దాడులు చేసుకునేంత పీక్ స్థాయికి పోతున్నారు. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనంటే కాంగ్రెస్ వర్గాలు చెప్పుకొంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని.. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం తెచ్చామని పథకం ప్రారంభంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చేందుకు సోనియాగాంధీ ఎంతో కృషి చేశారంటూ కామెంట్ చేశారు.

### పేదల ఆకలి తీర్చేది బీజేపీనే..

అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకంలోని మెజార్టీ ఖర్చు కేంద్రమే భరిస్తోందని బీజేపీ శ్రేణులు చెప్పుకొంటున్నారు. ఒక్కో కిలోకు కేంద్రం రూ.40లు చెల్లిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వంపై పడే భారం కేవలం రూ.10 మాత్రమే అంటూ విమర్శిస్తున్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ క్రెడిట్ అంతా తమదే అన్నట్లుగా వ్యవహరించడాన్ని బీజేపీ వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రధాని మోదీ పేదలందరికీ కడుపు నిండా తిండి పెట్టాలన్న సంకల్పంతో ప్రతి నెల ఒక్కరికి ఐదు కిలోల చొప్పున రానున్న నాలుగు సంవత్సరాలపాటు ఉచితంగా బియ్యం పంపిణీ చేసేందుకు నిర్ణయించారని పార్టీ నెతలు చెప్పుకొంటున్నారు.

### గిర్మాజిపేటలో బాహాబాహి..

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జిల్లా మంత్రి కొండా సురేఖ పలు చౌక డిపోల్లో ప్రారంభించారు. అయితే సన్నబియ్యం పథకంలో సింహభాగం నిధులు కేంద్రమే భరిస్తున్నందున ప్రతి రేషన్ షాపు ముందు ప్రధాని మోదీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు పట్టుబడుతున్నారు. అందులో భాగంగానే నగరంలోని 27వ డివిజన్ గోవిందరాజుల గుట్ట ప్రాంతంలోని చౌకడిపోలో ఎదుట బీజేపీ శ్రేణులు మోదీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీనిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీని తొలగించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ నేతలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీశారు. దీంతో ఇరు వర్గాలు బాహాబాహికి దిగారు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ కయ్యానికి కాలు దువ్వారు. మోదీ ఫ్లెక్సీ లేకుండా సన్నబియ్యం పంపిణీ చేయడాన్ని బీజేపీ శ్రేణులు తప్పుబట్టారు. ఒక దశలో ఒకరినొకరు తొసుకునే పరిస్థితి నెలకొంది. పరిస్థితి చేయి దాటిపోతుందని గ్రహించిన పోలీసులు రంగప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంతింపజేశారు.

# సన్న బియ్యం పంపిణీ.. దేశానికే ఆదర్శం

- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలకు పెద్దపీట
- పేదల పక్షాన నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికే ఆదర్శమని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని పలు విడిజన్లలో మంత్రి సురేఖ చేతుల మీదుగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వరంగల్ పట్టణంలోని 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోటలోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని నగర మేయర్ గడు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ–రవిలతో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందన్నారు. లబ్ధిదారులు కూడా దీనిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని గుర్తు చేశారు. నేడు ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియోగించుకోవడంతో అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తీవ్రంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు. గోవిందరాజుల గుట్ట రేషన్ షాపులో సన్నబియ్యం పథకానికి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.

### పలు శంకుస్థాపనలు..

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 42 వ డివిజన్ రంగశాయిపేట లెనిన్ నగర్ లో రూ. 22 లక్షలస్పెషల్ డెవలప్ మెంట్ నిధులతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, స్థానిక కార్పొరేటర్ గుండు చందనలతో కలసి శంకుస్థాపన చేశారు. గ్రేటర్ పరిధిలోని 27 వ డివిజన్ లో రూ.30 లక్షల బల్దియా జనరల్ ఫండ్ నిధులతో కూరగాయల మార్కెట్ ఓపెన్ షెడ్ పనులకు కొండా సురేఖ శంకుస్థాపన చేశారు.



# శివాలయంలో శ్రీరామ నవమి

- వేడుకలకు సర్వం సిద్ధం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని శివాలయంలో ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా ఉదయం పదకొండు గంటలకు ఆలయ అర్చకులు, అవధానుల సీతారామ శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు పబ్లిక్ గార్డెన్ శివాలయం ట్రస్ట్ వెల్లడించింది. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు మహా అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్రుల కృపా కటాక్షములు పొందాలని పబ్లిక్ గార్డెన్ శివాలయం ట్రస్ట్ తెలిపింది.

### జీఎంఆర్ లో..

హనుమకొండ వడ్డేపల్లి లోని జీఎంఆర్ బృందావన్ అపార్ట్మెంట్స్ లో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జీఎంఆర్ బృందావన్ అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. లాన్ లోని ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు వి.దయాకర్ రెడ్డి, జి.స్వర్ణ కుమార్, కోశాధికారి డి.నవీన్ కుమార్ తెలిపారు. కళ్యాణం అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఆశీర్వచనము, తీర్థప్రసాద, తలంబ్రాల వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 2.30 గంటలకు విందును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సాయంత్రం 6.30 గంటలకు కళ్యాణమూర్తుల ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను.. త్వరగా ప్రారంభించండి

- పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య
- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శికి వినతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల వరంగల్ కు మంజూరైన సీజీహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్‌ను త్వరగా ప్రారంభించేందుకు వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలిసింగ్ ను ఢిల్లీలోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వరంగల్‌కు సీజీహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ మంజూరైనప్పటికీ వైద్య అధికారులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టకపోవడంతో సేవలు నిలిచిపోయాయని వివరించారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో సుమారు 12,000 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందిన వారు సీజీహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ కడియం కావ్య వెల్లడించారు. వృద్ధ పెన్షనర్‌లకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, రోజువారీ వైద్య సహాయం వారికి అవసరం ఉందని తెలియజేశారు. ప్రస్తుతం వరంగల్ లో సీజీహెచ్ఎస్ కేంద్రం లేకపోవడంతో దాదాపు 350 కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరితగతిన వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ యొక్క సేవలు అందించేందుకు అవసరమైన వైద్య అధికారులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలిసింగ్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, ఏప్రిల్ 05, 2025

# రేపు హిందూ విజయ యాత్ర

■ వాల్ పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** శ్రీరామనవమి వేడుకల సందర్భంగా హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో "హిందూ విజయ యాత్ర" (బైక్ ర్యాలీ) ను నిర్వహించనున్నట్లు హిందూ సేవా సమితి అధ్యక్షులు నాగపురి వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ శ్రీరామనవమి రోజున సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానుంది. యాత్ర కాజీపేటలోని కడిపికొండ బ్రిడ్జి వద్ద ప్రారంభమై, సుబేదారి, హనుమకొండ చౌరస్తా, పోచం మైదాన్ మీదుగా సాగి, దుర్గేశ్వరాలయంలో ముగియనుంది. ఈ యాత్రకు సంబంధించి వాల్ పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, "భారత గడ్డపై జన్మించిన ప్రతి వ్యక్తికి భగవాన్ శ్రీరాముడు ఆదర్శప్రాయుడు. తల్లిదండ్రుల పట్ల భక్తి, తమ్ముళ్ల పట్ల వాత్సల్యం, గురువుల పట్ల అపారమైన భక్తి, అసాధారణమైన శౌర్యపారాక్రమాలు కలిగి ఉన్న సర్వశక్తిమంతుడైన శ్రీరాముడు" అని పేర్కొన్నారు. భగవాన్ శ్రీరాముడు భవ్యమైన మందిరంలోకి అడుగుపెట్టిన వేళ, హిందూ విజయయాత్రను నిర్వహించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి శోభాయాత్రలు హిందూ సమాజంలో చైతన్యం, ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ విజయయాత్రలో 12 అడుగుల శ్రీరాముని విగ్రహంతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. వరంగల్ ట్రైసిటీ పరిధిలోని రామభక్తులు, హిందూ భక్తులు, అయ్యప్ప, హనుమాన్ భక్తులు పెద్దఎత్తున హాజరై విజయయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ హిందూ సేన రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్, హిందూ సేవా సమితి సభ్యులు వెంకట్ రెడ్డి, గోగికర్ క్రాంతి, రానా యాదవ్, నవీన్ వసంత్, గడ్డం భరత్, నిఖిల్, రవి, నవీన్, సురేష్, రాజేష్, కుమార్, సాయి శివ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** రాయపర్తి మండల కేంద్రంలో బండారి అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. కొత్త రాయపర్తిలో గారే వెంకన్న భార్యకు అనారోగ్యంతో ఉండగా పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఎనగందుల యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, ఎండీ యూసఫ్, కోలా సంపత్, ఆనంతుల కృష్ణ రెడ్డి, ఎండీ అక్బర్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, ఐత రవి, ఉబ్బని కిషోర్, గారే నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎండాకాలంలో పోషక విలువలతో కూడిన సాత్విక ఆహారం, ద్రవ పదార్థాలను మితంగా తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్‌కు లోనవకుండా శరీరాన్ని కాపాడుకోవచ్చని మిల్లెట్ హబ్ నిర్వాహకులు కుసుమ సురేష్, కవిత దంపతులు సూచించారు. శనివారం హనుమకొండ ఎక్సైజ్ కాలనీ రైతుబజార్‌లో మహిళా వ్యాపారులు, వినియోగదారుల కోసం "పౌష్టికాహారం ప్రాముఖ్యత" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, చిరుధాన్యాలు, పోషకాహారం మీద ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నగర వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు మరియు ఔషధ గుణాలు కలిగిన అశ్వగంధ మొదలైన పదార్థాలతో తయారుచేసిన శరీరానికి శక్తిని ఇచ్చే జావను ఉచితంగా పంపిణీ చేశారు.

# ఉచిత సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వ పథకమే

➲ బీజేపీ జిల్లా కార్యదర్శి జడ సతీష్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకంలో ప్రధాన పాత్ర కేంద్ర ప్రభుత్వదేనని బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్ తెలిపారు. వర్ధన్నపేట మండలంలోని కాట్రయాల గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ షాపుల వద్ద ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోవిడ్ ప్రారంభమైన నాటి నుంచి గత నాలుగేళ్లుగా దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని, అదే విధంగా వచ్చే నాలుగేళ్ల పాటు కూడా ఈ పథకాన్ని కొనసాగించనుందని పేర్కొన్నారు. ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు ఐదు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వమే మొత్తం ఖర్చును భరిస్తుందని స్పష్టంచేశారు. రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించేందుకు కావాల్సిన గోనె సంచులు, హమాలీ, సుతిలిదారాల ఖర్చు సహా అన్నింటినీ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిత్వ పాత్ర మాత్రమే పోషిస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రతి సంవత్సరం ఉచిత బియ్యం కోసం రూ.10,000 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందించే ఒక్క కిలో బియ్యానికి మాత్రమే సుమారు రూ.2,000 కోట్లు ఖర్చువుతోందని, కానీ ఈ పథకాన్ని తాము అమలు చేస్తున్నట్లు ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని తప్పుబట్టారు. ప్రధానమంత్రి మోదీ ఫొటోలను రేషన్ కార్డులపై, ప్రభుత్వ ఫ్లెక్సీల్లో పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలు ఈ నిజాలను తెలుసుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ చెంగల సురేష్, బూత్ మండల నాయకులు ఇటుకల ప్రశాంత్, బూత్ కమిటీ సభ్యులు వడ్డే దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయివాణి విద్యానికేతన్ 35వ వార్షికోత్సవం



**వరంగల్ వాయిస్, మల్హర్ :** భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచెర్లలోని శ్రీ సాయివాణి విద్యానికేతన్ 35వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు అధ్యక్షతన పూజ కార్యక్రమాలు, విద్యార్థుల స్వాగత నృత్యాలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పలు పాఠశాలల కరస్పాండెంట్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్షికోత్సవ వేడుకలో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సభా వేదికపై వారి తల్లిదండ్రులకు పాద పూజ నిర్వహించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. వార్షికోత్సవ వేడుకలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బోనాల పండుగ పాటకు విద్యార్థులు చేసిన డ్యాన్స్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## జీఎంఆర్ లో రేపు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**వరంగల్ వాయిస్, వడ్డేపల్లి :** హనుమకొండ వడ్డేపల్లిలోని జీఎంఆర్ బృందావన్ అపార్ట్మెంట్స్ లో శ్రీరామనవమిని పురస్కరించుకుని, ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్టు అపార్ట్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఒక ప్రకటనలో వెల్లడించింది. అసోసియేషన్ అధ్యక్షుడు వి.దయాకర్ రెడ్డి, కార్యదర్శి జి. స్వర్ణ కుమార్, కోశాధికారి డి.నవీన్ కుమార్ వివరించారు. జీఎంఆర్ లాన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై, కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ పుణ్య కార్యక్రమం జరుగనుంది. కళ్యాణ మహోత్సవం అనంతరం, మధ్యాహ్నం 2 గంటలకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదం, తలంబ్రాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. అదే విధంగా, మధ్యాహ్నం 2:30 గంటలకు భక్తుల కోసం విందు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సాయంత్రం 6:30 గంటలకు కళ్యాణమూర్తుల ఉత్సవ విగ్రహాల తో షోభాయాత్ర కూడా నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలియజేశారు.

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాల పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మండుటెండల్లో విధులు నిర్వహిస్తూ కష్టపడుతున్న వరంగల్ ట్రాఫిక్ సిబ్బందికి సహాయంగా, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ డాక్టర్ ఆడెపు రవీందర్ 100 చలువ కళ్లద్దాలను అందజేశారు. వేడిలో తమ కళ్లను రక్షించుకునేందుకు ఈ చలువ కళ్లద్దాలు ఉపయోగపడతాయని భావించి, ట్రాఫిక్ సిబ్బందికి ఈ సహాయాన్ని అందించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, డాక్టర్ రవీందర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారం మరువలేం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ లక్ష్మీగణపతి సహకార పరపతి సంఘం నిర్వహిస్తున్న చలివేంద్రంలో శనివారం వినాయక స్టూడియో యాజమాని కోట నగేష్ తల్లి కోట లక్ష్మి జ్ఞాపకార్థంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, కోశాధికారి దుస్సా కృష్ణ, ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, దాసి శివకృష్ణ, సహాయ కార్యదర్శి మండల చంద్రశేఖర్, క్యాతం శ్రీనివాస్, ఆర్గనైజర్ బండారి లక్ష్మణ్, గౌరవ సలహాదారులు వంగరి రవి, కార్యవర్గ సభ్యులు గాజుల రాజేష్, ములుక సురేష్, క్యాతం రవీందర్, కూరపాటి సతీష్, వంగ ఐలయ్య, ఆడెపు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో పనిచేస్తున్న సుమారు 250 మంది ఆయుష్ నాలుగో తరగతి ఉద్యోగులు ప్రస్తుతం నెలకు రూ.13,800 వేతనంతో సేవలు అందిస్తున్నారని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నాఅన్నారు. ఇందులో రూ.1,800 ఈపీఎఫ్ కట్ చేయబడుతుంది. దాంతో, వారికి చేతికి మిగిలే వేతనం కేవలం రూ.10,200 మాత్రమే. ఇలాంటి తక్కువ జీతంతో ప్రస్తుత పరిస్థితుల్లో జీవనం కొనసాగించడం కష్టసాధ్యమవుతోంది. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) 10 సంవత్సరాలపాటు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చినా, అమలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 16 నెలలు గడుస్తున్నా, ఆయుష్ ఉద్యోగులపై ఎలాంటి స్పందన కనబర్చలేదు. కాబట్టి, ఇప్పటికైనా ఆయుష్ ఉద్యోగుల బాధలను అర్థం చేసుకొని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా "సమాన పనికి సమాన వేతనం" సూత్రం మేరకు ఆయుష్ 4వ తరగతి ఉద్యోగులకు కనీసం రూ.26,000 వేతనం ఇవ్వాలని, ఇందుకు ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, 1994 చట్టాన్ని అమలు చేస్తూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2014 లోపు నియమితులైన వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆయుష్ ఉద్యోగుల సమస్యలపై చర్చకు పిలిచి తగిన నిర్ణయాలు తీసుకోవాలని, జీవో విడుదల చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని కోరారు.

# పేదల ఆకలిని తీర్చేందుకే సన్నబియ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్:** కొత్తవాడ రేషన్ షాపు నంబర్ 227 లో డీలర్ గుడిబోయిన గోపాల రావు షాపులో శనివారం మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, 23వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి చిప్ప వెంకటేశ్వర్లు నేత, మాజీ కార్పొరేటర్ గుడిబోయిన మణి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు నేత మాట్లాడుతూ "దేశంలోనే చారిత్రాత్మకంగా నిలిచే విధంగా ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది పేదల ఆకలిని తీర్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచన" అని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు నాణ్యతలేని దొడ్డు బియ్యం అందించాయని, అందువల్ల ప్రజలు తినకుండా అమ్ముకొనేవారని పేర్కొన్నారు. అలా ఆ బియ్యం మిల్లర్ల చేతిలోకి వెళ్లి తప్పు దారి పట్టేదని చెప్పారు. తక్కువ నాణ్యత బియ్యం వల్ల ప్రభుత్వ ఖజానా ఖర్చవుతూ, పేదల ఆకలిని తీర్చలేకపోయిందన్నారు. ఇప్పటి ప్రజా ప్రభుత్వంలో నాణ్యమైన సన్న బియ్యం అందించబడుతూ, ప్రజలంతా సంతృప్తిగా తీసుకుంటున్నారని తెలిపారు. అలాగే పేదలకు గ్యాస్ అందుబాటులో ఉండే విధంగా పొయ్యి కిందకు సబ్సిడీతో కూడిన వంటగ్యాస్, ఇప్పుడు సన్నబియ్యం కూడా ఇవ్వడం వల్ల ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు సతీష్, నంబి మురళి, ఎస్‌కే హైదర్, చిప్ప యాదగిరి, సమ్మక్క, పరిమళ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

**వరంగల్ వాయిస్, దామెర:** మండల పరిధిలోని లాదెల్ల గ్రామంలో లాదెల్ల బిక్షపతి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి కొడుకులు లేకపోవడంతో ముగ్గురు కుమార్తెలే కావడంతో పెద్ద కుమార్తె శోభారాణి తండ్రికి కర్మకాండలను నిర్వహించింది.



# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

◆ 8న ప్రజా ధర్నాను విజయవంతం చేయండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఉదయం 11 గంటలకు జరగనున్న ప్రజా ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. హనుమకొండ కాళోజి సెంటర్‌లో శనివారం వారు ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో ఆదివాసీ ప్రజలపై కేంద్రం, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు నిర్వహిస్తున్న హత్యాకాండను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. "జల్, జంగల్, జమీన్, ఇజ్జత్ హమారా హై" అంటూ అడవులను, అందులోని సహజ వనరులను కాపాడుకునేందుకు పోరాడుతున్న ఆదివాసీ సంఘాలను నిషేధిస్తూ, సంఘ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుల్లోకి పంపుతున్న చర్యలను తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూల్‌లో పేర్కొన్న ఆదివాసుల హక్కులను మోదీ-అమిత్ షా ప్రభుత్వం లాంగించుతోందని, ఇది రాజ్యాంగ ఉల్లంఘన అని ఆరోపించారు. ముఖ్యంగా చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆదివాసులపై భారీ స్థాయిలో అణచివేత, నిర్బంధం, జాతి హననాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇదంతా బహుళజాతి సామ్రాజ్యవాద సంస్థలు, దళారీ కార్పొరేట్ కంపెనీలకు అటవీ సంపదను అప్పగించేందుకేనని పేర్కొన్నారు. గత ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 400కి పైగా ఆదివాసులు, మావోయిస్టు నాయకులు, కార్యకర్తలు ఎన్కౌంటర్ పేరుతో హత్య చేయబడ్డారని తెలిపారు. ఈ అమానవీయ చర్యలపై నిరసనగా జరగనున్న ప్రజా ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, ఐఎఫ్‌టీయూ నగర కార్యదర్శి బన్న నర్సింగం, అనిల్, రాజేష్, శ్రీను, మురళి పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అత్యవసరం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి:** రాజ్యాంగ పరిరక్షణ కోసం "జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్" నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా చేర్చే లక్ష్యంతో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామం నుంచి వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టారు. శనివారం జరిగిన ఈ యాత్రలో ముఖ్యఅతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావుతో పాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ యాత్ర అన్నారం గ్రామం నుంచి ప్రారంభమై వ్యయాదూప తండా, పెద్ద తండా, మోత్య తండా, రావూరు గ్రామం వరకు సుమారు 6 కిలోమీటర్ల పాటు కొనసాగింది. యాత్ర ప్రారంభానికి ముందు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాగరాజు, "రాజ్యాంగ పరిరక్షణ అనేది నేటి అత్యవసరమని, జై బాపు–జై భీమ్–జై సంవిధాన్ నినాదంతో ఉద్యమం కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు. ఈ యాత్రలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, నియోజకవర్గ ఇంచార్జ్ కుందూరు వెంకటరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడుగు వినయ్ కుమార్, గ్రామ శాఖల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సన్నబియ్యంతో పేదల ఇళ్లలో ఆనందం



**వరంగల్ వాయిస్, రేగొండ :** పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సన్నబియ్యం పంపిణీ పథకం పేదల ఇళ్లలో సంతోషాన్ని నింపింది. ఈ పథకాన్ని ప్రారంభించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానిదని రేగొండ మండల మాజీ ఎంపీటీసీ బొజ్జం రవి తెలిపారు. శనివారం నారాయణపూర్ గ్రామంలో రేషన్ డీలర్లు భలే రావు పద్మ మనోహర్రావు దంపతుల ఆహ్వానంపై, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు బొజ్జం రవి, ఉమ్మడి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి తో కలిసి సన్న బియ్యాన్ని అర్హులైన కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జం రవి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్, మహిళల బస్సు ప్రయాణం, వంటగ్యాస్ సబ్సిడీ, సన్నబియ్యం వంటి పథకాల ద్వారా పేదలకు వేలాది రూపాయల ప్రయోజనం కలిగించిందని తెలిపారు. అంతేకాక, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోటంచగూడి చైర్మన్ బాలే రావు కిషన్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తకొండ సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బొల్లరపు భద్రయ్య, సీనియర్ నాయకులు బాలే రావు మనోహర్ రావు, రత్న మల్లేష్, మోటం ఓదెలు, మోటం నర్సయ్య, చిలివేరు రమేష్, తనుగుల భద్రయ్య, గనపాక కోటి, తనుగుల పవన్ తదితర యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీపై సీఎం గొప్పలు

■ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్



**వరంగల్ వాయిస్, దామెర :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ విషయంలో "సొమ్మొకరిది సోకొకరిది" విధానం పాటిస్తోందని హనుమకొండ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్ తీవ్ర విమర్శలు చేశారు. దేశం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ దేశాలు కూడా మోదీ పాలనను గౌరవంగా "బాస్" అని సంబోధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదుగుతుండటం మోదీ పాలనకు నిదర్శనమని తెలిపారు.ల్యాదెళ్ల గ్రామ బూత్ అధ్యక్షులు అన్నబోయిన రోహిత్, జక్కుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు ఉచితంగా సన్న బియ్యం అందజేస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటంతో తెలియజేశారు. దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ లక్ష్యం నిరుపేదల సంక్షేమమే అని, కరోనా కాలం నుంచి రేషన్ కార్డుదారులకు ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేస్తున్నదీ కేంద్ర ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నది కేవలం ఒక కిలో మాత్రమేనని, మిగతా అయిదు కిలోలు కేంద్రం ఇచ్చేదేనని పేర్కొన్నారు. ప్రతి రేషన్ షాప్‌లో ప్రధాని మోదీ ఫొటోను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్, సీనియర్ నాయకులు కొలనుపాక సుధాకర్, డెంగు నవీన్ కుమార్, ప్రశాంత్, యశ్వంత్ తదితరులు, అలాగే రేషన్ బియ్యం లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరు పట్టణంలోని పాలకేంద్రం సెంటర్ లో బాబు జగజీవన్ రాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవవందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బాబు జగజీవన్ రామ్ భారత రాజకీయాల్లో ఎనలేని సేవలు అందించిన గొప్ప నేత అని కొనియాడారు. ఆయన దళితుల హక్కుల కోసం పోరాడిన సామాజిక నాయకుడే కాక, దేశ స్వాతంత్ర్యం తర్వాత పలు ముఖ్యమైన పదవుల్లో దేశానికి అద్భుత సేవలు అందించిన గొప్ప పరిపాలకుడిగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. బాబు జగజీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారని, నేటి యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన తీసుకున్న చర్యలు, చూపిన నైతికత, ప్రజాస్వామ్య నిబద్ధత ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఇలాంటి మహానాయకుల జయంతులను



జరుపుకోవడం ద్వారా వారి సేవలను గుర్తు చేసుకోవడమే కాదు, వారి ఆశయాలను సాకారం చేయడానికి మనం కట్టుబడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగలపెల్లి రాంచంద్రయ్య, జీనుగా సురేంద్రరెడ్డి, సంచు సంతోష్, సోమ రాజశేఖర్, విజయ్ పాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కొమురయ్య, ఐలయ్య, దేవేందర్ రాజు, పార్టీ కార్యకర్తలు, సామాజిక సేవకులు పాల్గొన్నారు.

# రాజీలేని పోరాటానికి నిదర్శనం జగ్జీవన్ రామ్ జీవితం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్:** మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు అర్షం స్వామి నేతృత్వంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంలో మాట్లాడిన అర్షం స్వామి, బాబు జగ్జీవన్ రామ్ తన జీవితాన్ని అంటరానితనం, సామాజిక అసమానతలపై రాజీలేని పోరాటానికి అంకితమయ్యారని పేర్కొన్నారు. ఆయన జీవితం దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, భారత మాజీ ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు అపూర్వమని కొనియాడారు. దేశ రాజకీయ చరిత్రలో ఆయనకు చిరస్థాయిగా గుర్తింపు ఉందని, దేశ అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు మరిచిపోలేనివని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్షం బలరాం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు, పీఏసీఎస్ డైరెక్టర్ పిట్టల సూరయ్య, పొనుగోడు సత్యం విశ్వకర్మ జిల్లా ప్రధాన కార్యదర్శి, పిట్టల రాజమౌళి (దళిత బహుజన కూలీ రైతు వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్), ఉడుత ప్రభాకర్, పంచనేని రాజేశ్వరరావు, తుప్పరి రమేష్, అర్షం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**ధర్మసాగర్, వరంగల్ వాయిస్:** సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి తన జీవింతాంతం వరకు కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్య్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సమతా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. బాల్యంలోనే, పాఠశాలలో చదువు కొనసాగిస్తున్న సమయంలో, మొదటిసారిగా ఆయన వివక్షను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత విశ్వవిద్యాలయం చదువులో కూడా ఆయనపై వివక్ష చూపబడింది. ఈ అనుభవాలు సమాజంలో ఉన్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఆయనకు ప్రేరణగా మారాయి. బాబు జగ్జీవన్ రామ్ అన్యాయానికి వ్యతిరేకంగా ధీటుగా పోరాడారు. షెడ్యూల్ కులాలను సంఘటితం చేసి, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. రాజ్యాంగ సభ సభ్యుడిగా, దళితుల హక్కుల కోసం ఆయన పోరాటం ఎనలేనిది. 1946లో, జవహర్‌లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్‌లో అత్యంత చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతంత్ర్యం



వచ్చిన తరువాత, దేశానికి మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ఆ తర్వాత కమ్యూనికేషన్, రైల్వే, రవాణా, ఆహారం, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల్లో బాధ్యతలు నిర్వహించారు. హరిత విప్లవాన్ని విజయవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారు. భారతదేశ చరిత్రలో సుదీర్ఘకాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారు. దళితుల హక్కుల కోసం జీవితం మొత్తం అంకితం చేసిన బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి.

# బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలి

**వరంగల్ వాయిస్, దామెర :** పులుకుర్తి గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలో డా,, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ మాజీ సర్పంచ్ పెరుక సత్యం పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం చేసిన యోధుడు జగ్జీవన్ రామ్ అని ఆయన కొనియాడారు. మరో విశిష్ట అతిథిగా పీఏసీఎస్ డైరెక్టర్ ఈదునూరి సంతోష స్వామి హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, సమతావాదీ, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ గోవిందు సంధ్య, అశోక్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈదునూరి సంజీవరావు మాదిగ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ముంద్రాతి కిరణ్, టీఎమ్మార్పీఎస్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు పాముల రమేష్ వర్మ, కాంగ్రెస్ పార్టీ



ఎస్సీ సెల్ దామెర మండల అధ్యక్షుడు గోవిందు ప్రేమ్ కుమార్ మాదిగ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుంట మల్ల రాజు, మాజీ పాక్స్ డైరెక్టర్ గోవిందు జయ, డాక్టర్ రవికుమార్, కారోబార్ గోవిందు ఆనంద్, సోషల్ వెల్ఫేర్ పేరెంట్స్ జిల్లాకమిటీ సభ్యులు అంకేశ్వరపు నాగేష్, మాదారపు భాస్కర్, పేరుక సుధాకర్, గోవిందు శాంతి భూషణ్, ముంద్రాతి లక్ష్మీపతి, గోవిందు దయాకర్, గోవింద్ సునీల్, మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది సుధాకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కంపెనీ కార్యదర్శి బక్క దానయ్య (ఏడీఈ), కంపెనీ ఉపాధ్యక్షులు రౌతు రమేష్ కుమార్ (ఎల్ఐ), అలాగే అసోసియేషన్ ప్రతినిధులు కలిసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతి కోసం చేసిన అహర్నిశ శ్రమను, అలాగే భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన పాత్రను వివరించి ఆయన సేవలను స్మరించుకున్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాని పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, సమన్వయం కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, బొచ్చు చెందర్, చిన్నల గౌనాద్, మడికొండ సంపత్ కుమార్, మడికొండ శ్రీనివాస్, నల్లెళ్ల అనిల్, దుప్పటి సాంబశివుడు, బండారి కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ సతీష్, నాని, మంద శామ్, బోచ్చు కోమల రాఘవ, వీనియ్ రమేష్, రాజేష్, రాహుల్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కట్కూరి రాజమౌళి దశదినకర్మకు హాజరైన ప్రముఖులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీరాజ్ కాటన్ ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్, తెలంగాణ కాటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, ఉమ్మడి వరంగల్ జిల్లా కాటన్ మిల్లర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కట్కూరి నాగభూషణంకు ఇటీవల పితృవియోగం కలిగింది. శనివారం కీ॥శే॥ కట్కూరి రాజమౌళి దశదినకర్మను హనుమకొండలోని సునీల్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రజాపరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, క్రెడాయ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నిప్పుని సత్యనారాయణ, జర్నలిస్టు వేముల సదానందం పాల్గొన్నారు. వారు కట్కూరి రాజమౌళి చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

# సీతారామ కళ్యాణ మహోత్సవ ఆహ్వానం



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని అలియాబాద్ గ్రామంలో ఆదివారం శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ యూత్ నాయకుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం జరుగుతుందని, కళ్యాణ అనంతరం మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పరకాల చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు చేరుకొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని అగ్రంపాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మద్దూరి సాంబయ్య తల్లి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా చల్లా ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, బొల్లోజుల కుమారస్వామి కూస కుమారస్వామి జాతర మాజీ చైర్మన్ శీలం సాంబయ్య కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడిని పరామర్శించిన నాగుర్ల



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల రైతు రక్షణ సమితి మండల అధ్యక్షుడు వాంకె రాజు తాత వాంకె రాజేశ్వరరావు మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి,నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.మోటె చిరంజీవి, లోకటి శ్రీనివాస్, కొర్రి నాగరాజు, వాంకె శ్రీనివాస్, జూపాక భాస్కర్ తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ అక్షితకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, కరీంనగర్ :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాడీ వైద్య సేవల్లో విశేషంగా కృషి చేస్తున్న వైద్యురాలు డా. అక్షిత విశేష గుర్తింపు పొందారు. తాను విద్యార్హత పొందిన కేఎన్ డీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలో ఉపాధ్యాయులు డాక్టర్ అక్షితను ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా నాడీ వైద్యరంగంలో సేవలందిస్తూ తెలంగాణ రాష్ట్రం నుంచి మొట్టమొదటి నాడీ తెరపిస్టుగా వెస్టన్ అమెరికా యూనివర్సిటీ నుంచి పద్మశాలి ముద్దుబిడ్డ కల్లేపల్లి అక్షిత ఆయుర్వేద డాక్టర్ గా డాక్టరేట్ అందుకున్నారు. కల్లేపల్లి అక్షిత నాడీ వైద్య రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి గౌరవప్రదమైన డాక్టర్ రేట్ అవార్డును అందజేసి గౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెను గురువులు అభినందించి మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షిస్తూ అభినందించారు.

## రజనీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా



**వరంగల్ వాయిస్, పరకాల :** మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సూదమల్ల రజినీకాంత్ కొద్దిరోజుల క్రితం మృతి చెందారు. శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రజినీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

■ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం ఐజేయూ అనుబంధ సంస్థ అయిన టీయూడబ్ల్యూజే ద్వారా మాత్రమే సాధ్యమని, ఈ సంఘమే జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు పేర్కొన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలను అందించడంలో ఈ సంఘానికే కీలక పాత్ర ఉందన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్ నగరంతో పాటు మండల స్థాయిలో కూడా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కల్పించేందుకు ఐజేయూ పోరాటం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు యూనియన్ కృషి చేస్తోందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని, ప్రభుత్వానికి సమస్యలను వినిపించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ సంఘంపై జర్నలిస్టులకు గాఢ విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూలో సభ్యత్వం తీసుకోవాలని గాడిపెల్లి మధు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డా.పొడిశెట్టి విష్ణు వర్ధన్, ఎంఏ నయీం, సీనియర్ నాయకులు షఫీ ఉర్ రహమాన్, బి.శ్రీహరి రాజు, నామని కిషన్, దామోదర్, వంగ రమేష్, గజ్జి రమేష్, సుకుమార్ పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ అధ్యయన తరగతులు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** టీపీటీఎఫ్ దంతాలపల్లి, నరసింహులపేట మండల శాఖల ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయులకు ప్రత్యేక అధ్యయన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక హైస్కూల్, దంతాలపల్లి పాఠశాలలో టీపీటీఎఫ్ దంతాలపల్లి మండల అధ్యక్షుడు తాళ్లూరి రవీందర్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ తరగతులలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె.వేణుగోపాల్ "సర్వీస్ నిబంధనలు, పాఠశాలల్లో నిర్వహించవలసిన రిజిస్టర్లు, సెలవు నిబంధనలు" అనే అంశాలపై ఉపాధ్యాయులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. అలాగే రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు "విద్య–ఉపాధ్యాయుడు, ఉద్యమ కర్తవ్యాలు" అనే అంశంపై ఉపన్యాసం అందించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా టీపీటీఎఫ్ అధ్యక్షులు బలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.ఐలయ్య, సీహెచ్.శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్. ఉపేందర్, జిల్లా కార్యదర్శులు జనార్ధన్, సబియాబాను, పి.రవీందర్ రెడ్డి, నరసింహులపేట మండల అధ్యక్షులు వై.క్రాంతికుమార్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి సీహెచ్.సురేష్, జిల్లా కౌన్సిలర్ వి.వేణుగోపాల్ సీనియర్ కార్యకర్తలు టి.సురేందర్ గుప్తా, జి.వెంకట్రామనరసయ్య, బి.శ్రీనివాసు వివిధ మండలాల బాధ్యులు ఎండీ హఫీజర్ వి వి. శ్రీనివాస్ , కే శ్రీనివాస్, ఎస్ విద్యాసాగర్, పి.పావని, జి.చంద్రకళ, కె.స్వప్న, జి. నాగమణి, ఆర్ కవిత, ఎం రాములు, పి మురళీధర్, సుమారుగా వంద మంది కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బిల్లుల క్లియర్ చేయాలని విజ్ఞప్తి



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, ఆమె రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల బిల్లులు సుమారు రూ.30 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బిల్లుల విడుదల ఆలస్యం కావడంతో కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాక, పాలకుర్తి నియోజకవర్గం మొత్తానికి సంబంధించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బిల్లులు సుమారు రూ. 1.30 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని తక్షణమే క్లియర్ చేయాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్లను పూర్తి చేసుకుని జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి సమస్యల్లోకి నెట్టిందని విమర్శించారు. బిల్లుల మంజూరు ఆలస్యమవ్వడం వల్ల చెల్లింపులు లేక కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. బిల్లుల విడుదల ప్రక్రియను వేగవంతం చేసి, వెంటనే చెల్లింపులు జరపాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్ నాయక్, శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్‌లో భాగస్వాములు కండి

■ దాతలు ముందుకొచ్చి సేవాభావం చాటుకోవాలి

■ టీపీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** లయన్స్ క్లబ్ , శ్రీ భక్త మార్కేండేయ సేవా సంఘం, అభయ హస్పిటల్ డాక్టర్ల సహకారంతో డాక్టర్ గైతం వైద్యం(ఎండీ ఫీజిషియన్, డయోబెటాలజిస్ట్) ఆధ్వర్యంలో ప్రతి నెల ఒక ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిబిరాల్లో పేదలు, వృద్ధులు, వికలాంగులకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు అందించబడుతున్నాయి. ఈ బృహత్తర కార్యక్రమంలో మీరు కూడా భాగస్వాములు కావాలనుకుంటే మీ





వీలుకు అనుగుణంగా ఆర్థికంగా, వలంటీర్‌గాను సహకరించవచ్చు. మీకు ఆసక్తి ఉంటే నేరుగా మందులు అందించవచ్చు, నగదు రూపంలో సహాయం అందించి, మీ పేరుతో అవసరమైన మందులు పంపిణీ చేయవచ్చు. గత సంవత్సరం 15 వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఇది ఒక మహత్తరమైన సేవగా నిరంతం కొనసాగుతుంది. కాబట్టి ఈ కార్యక్రమానికి చేయూతగా ఉచిత మందులు అందించడం డబ్బుతో కూడుకున్న అంశం కావడంతో మీ మద్దతు కోరుతున్నాం. మీరు కూడా మీ కాలనీలో, లేదా మీకు ప్రీతికరమైన వ్యక్తుల జ్ఞాపకార్థంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించాలనే అభిలాష కలిగి ఉంటే రిటైర్డ్ ఉద్యోగి, టీపీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి, శ్రీ భక్తమార్కండేయ సేవా సంఘం అధ్యక్షుడు వైద్యం రాజగోపాల్ సెల్ నెంబర్ 94921 87832లో సంప్రదించవచ్చని కోరుతున్నారు.

# కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో..


## వెకేషన్‌లో ఎంజాయ్.. ఫొటోలు షేర్ చేసిన నేషనల్ క్రష్

అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఏంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.



# సింహానికి పాస్‌పోర్టు ఇచ్చిన రాజమౌళి

గత కొన్నిరోజులుగా షూటింగ్‌తో బిజీగా ఉన్న సూపర్ స్టార్ మహేశ్ బాబు తాజాగా ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కి వెళ్లాడు. రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని తిరిగిఇవ్వడంతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చాడు ప్రిన్స్. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని లాక్కొని ఎటు వెళ్లకుండా చేసినట్లు ఒక వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ వీడియో కూడా అప్పుడు పాపులర్‌గా మారింది. అయితే ఆ వీడియోకు తాజాగా కౌంటర్ ఇచ్చాడు మహేశ్ బాబు. నా పాస్‌పోర్ట్ నాకు వచ్చినట్లు ఒక వీడియోను విడుదల చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.




# కూలీ వర్సెస్ వార్- 2



ఆ రెండు బిగ్ సినిమాలకు మధ్య తీవ్ర పోటీ

ఆగస్టులో రజనీ, ఎన్టీఆర్ సినిమాలు రిలీజ్

తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 14న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో అగ్ర సినిమా రాబోతుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ హీరోలుగా నటిస్తున్న చిత్రం వార్ 2. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. అయితే ఈ మూవీ కూడా ఆగష్టు 14నే విడుదల కాబోతుంది. రెండు పాన్ ఇండియా సినిమాలు అలాగే భారీ అంచనాలు కూడా ఈ రెండు సినిమాలకు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద క్లాష్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కూలీ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుండగా.. వార్ 2 దేశభక్తి నేపథ్యంలో రాబోతుంది.



# ఎన్టీఆర్ అంటే నాకు ఎంతో ఇష్టం

### హృతిక్‌రోషన్

యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే తారక్ గురించి మాట్లాడుతూ.. ''నాకు ఇష్టమైన సహనటుడు ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడు. మంచి టీమ్ మేట్. మా సినిమా అద్భుతంగా వచ్చింది. ఒకపాట మినహా వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆగస్ట్ 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న'' అని అన్నారు. దీంతో అక్కడున్నవారంత ఫుల్ ఖుషీ అయ్యారు. గతంలో స్పై థ్రిల్లర్ యాక్షన్ డ్రామాగా వచ్చిన వార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఇందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించారు. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అదే వార్ 2. ఇందులో హృతిక్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# పృథ్వీరాజ్ సుకుమార్‌కు షాక్

నోటీసులు జారీచేసిన ఆదాయపు పన్ను శాఖ

ఎల్ 2 ఎంపురాన్ సినిమా పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సీనియర్ హీరో మోహన్ లాల్ ఈ కాంట్రావర్సీపై క్షమాపణలు చెప్పారు. అలాగే నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ తల్లి మల్లికా సుకుమారన్ సైతం ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. తాజాగా పృథ్వీరాజ్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసింది. మూడు చిత్రాలలో నటుడి పారితోషికం గురించి సమాచారం కోరుతూ ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది. కడువ, జనగణమన, గోల్డ్ చిత్రాల పారితోషికానికి సంబంధించిన సమాచారం అందించాలని ఆ నోటీసులు పేర్కొంది. ఈ చిత్రాలకు నటుడు ఎటువంటి పారితోషికం తీసుకోలేదు. అయితే సహ నిర్మాతగా దాదాపు 40 కోట్లు సంపాదించాడని సమాచారం. ఈ పేరుతో వచ్చిన డబ్బుపై ఆదాయపు పన్ను శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇది సహజమైన ప్రక్రియ అని ఆదాయపు పన్ను శాఖ వివరించింది. గత నెల 29న పృథ్వీరాజ్ కు ఇమెయిల్ ద్వారా నోటీసు అందింది. ఈ నెల 29వ తేదీలోపు నోటీసుకు వివరణ ఇవ్వాలని వారికి తెలిపింది. ఇదిలా ఉండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త గోకులం గోపాలన్ చెన్నై కార్యాలయం, నీలంకర నివాసంపై ఈడీ నిన్న దాడులు నిర్వహించింది.అలాగే కేరళ, తమిళనాడులోని ఐదు ప్రదేశాలలో ఈ తనిఖీలు జరిగాయి. 14 గంటలపాటు ఈ తనిఖీలు జరిగాయని.. అర్ధరాత్రి పూర్తైనట్లు తెలుస్తోంది. నిన్న కోజికోడ్‌లో ఉన్న గోపాలన్‌ను సాయంత్రం చెన్నైకి పిలిపించి, అర్ధరాత్రి వరకు ప్రశ్నించారు. విచారణ అనంతరం పత్రాలు, రూ.1.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను వివరంగా పరిశీలించి, మళ్ళీ ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శనివారం, ఏప్రిల్ 05, 2025

# కమిషనరేట్ లో జగ్జీవన్ రామ్ జయంతి

- పూలమాల వేసి నివాళులర్పించిన సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ వాయిస్, క్రైం :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం తపించిన బాబు జగ్జీవన్ రామ్ విద్యార్థి దశ నుంచే కుల వివక్షపై పోరాడారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, ఆ తర్వాత ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారన్నారు. ఆయన దళితుల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం పోరాడారని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ రవి కుమార్ తో పాటు ఏసీపీ, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






### ఎల్బీ కళాశాలలో..

షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఎల్బీ కళాశాలలోని జయ సేన మెమోరియల్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కొండ సురేఖ హాజరై ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, డీఆర్ డీఓ కౌసల్య, జడ్ పీసీఈఓ రామ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్య లక్ష్మీ, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### స్టేషన్ ఘనపూర్ లో..

సామాజిక సమానత్వం, అంటరానితనం నిర్మూలనకు జీవితాన్ని దారపోసిన పోరాట యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొనియాడారు. జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా జఫర్ గడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వతంత్ర సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే మహానుభావుడు, దార్శినికుడు బాబూ జగ్జీవన్ రామ్ గారని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుని ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# పల్లి గింజపై రాముడి ప్రతిమ

- తయారుచేసిన మైక్రో ఆర్టిస్ట్ కుసుమ లింగమూర్తి

వరంగల్ కాశిబుగ్గ, సాయి గణేష్ కాలనీకి చెందిన మైక్రో ఆర్టిస్ట్ కుసుమ లింగమూర్తి శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాముని మీద భక్తితో పల్లి గింజ మీద శ్రీరాముని ప్రతిమను గీసి ఔరా అనిపించాడు. ఈయన గతంలోను, తెలంగాణ ఏర్పాటైన సమయంలో బియ్యపు గింజలతో తెలంగాణ ఆకారాన్ని, పల్లి, బియ్యపు గింజల మీద వినాయకుని బొమ్మను, శనగ పప్పు మీద వివేకానందుని బొమ్మను గీసి అందరినీ ఆకట్టుకున్నాడు. మును ముందు మరిన్ని కళాఖండాలను గీస్తానని చెప్పారు. **– వరంగల్ వాయిస్, కాశిబుగ్గ**



# భవ్యను సత్కరించిన మంత్రి సురేఖ

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్ వన్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 9 వ ర్యాంక్ మల్టీ జోన్-1 లో 3వ ర్యాంక్ సాధించిన కుమారి కుడికాల భవ్య శనివారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవ్యను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్ లో మరిన్న ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్య శారద, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తదితరులు భవ్యను అభినందించారు.

# ఆటపాటలతో విద్యాభ్యాసం సాగాలి




- కార్పొరేటర్ చాడా స్వాతి
- ఘనంగా పల్లవి కిడ్స్ స్కూల్ వార్షికోత్సవం

**వరంగల్ వాయిస్, రాంనగర్ :** విద్యాభ్యాసం ఆటపాటలతో సాగాలని, తద్వారా పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుందని కార్పొరేటర్ చాడా స్వాతి అన్నారు. హనుమకొండ రాంనగర్ లోని పల్లవి కిడ్స్ స్కూల్ మొదటి వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్వాతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లలు ఇష్టంగా, ఉత్సాహంగా చదువుకున్నప్పుడే విద్యలో రాణిస్తారని పేర్కొన్నారు. విభిన్నమైన బోధనను అందిస్తున్న పల్లవి కిడ్స్ స్కూల్ నిర్వాహకులను ఆమె అభినందించారు. స్కూల్ డైరెక్టర్ కొండా శిరీష మాట్లాడుతూ పిల్లలు ఇష్టంగా చదువు నేర్చుకునేలా తమ పాఠశాలలో ఆధునిక విద్యాబోధనను అందిస్తున్నామని తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థుల ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. విభిన్న వేషధారణల్లో పిల్లలు అలరించారు. జాతీయ సమైక్యతను చాటేలా కార్యక్రమం కొనసాగింది. వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లవి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ నవీన్, పరకాల ఆర్డీఓ నారాయణ, శ్రీనివాస్, స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# శ్రామిక నేత బాబు జగ్జీవన్ రామ్

- ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మానవ హక్కుల కోసం, శ్రామికుల హక్కుల కోసం, దళితుల అభ్యున్నతికి పాటుపడ్డ మహానాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని కీర్తించారు. హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో శనివారం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అహర్నిశలు పోరాడిన నాయకుడు అని కొనియాడారు. స్వతంత్ర భారతదేశంలో ఎన్నో కీలక పదవులు నిర్వహించి, సామాజిక సమానత్వానికి కృషి చేసిన మానవతావాది ఆయన అన్నారు. ప్రజానాయకుడిగా ఎన్నో పదవులు అధిష్టించి రాజకీయం, పరిపాలన, సామాజిక సేవా రంగాల్లో ఆయన చూపిన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అన్నారు. నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన జగ్జీవన్ రామ్ యావత్ భారత ప్రజానీకం గుండెల్లో కొలువై ఉన్నారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, పరిపాలనా దక్షుడు, ప్రజలచేత అప్యాయంగా బాబుజీ అని పిలిపించుకున్నారని చెప్పారు. ఆయన జన్మదినాన్ని ఏప్రిల్ 5న దేశవ్యాప్తంగా సమతా దివస్ గా జరుపుకుంటారని అన్నారు. మనందరం ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, సమాజంలో సమానత్వం, న్యాయం, సేవాభావాన్ని చాటిచెప్పేలా మన కృషిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇంచార్జి డైరెక్టర్ హెచ్చార్డీ బి.అశోక్ కుమార్, ఇంచార్జి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ టి.సదర్ లాల్, ఇంచార్జి డైరెక్టర్ ఫైనాన్స్ వి.తిరుపతి రెడ్డి, ఇంచార్జి డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్, సీఈలు కె.తిరుమల్ రావు, రాజుచౌహాన్, అశోక్, రవీంద్రనాథ్, బికంసింగ్, వెంకట రమణ, జాయింట్ సెక్రటరి కె.రమేష్, జీఎంలు అన్నపూర్ణ, వేణుబాబు, వెంకట కృష్ణ, శ్రీ కృష్ణ, వాసుదేవ్, నాగ ప్రసాద్, శ్రీనివాస్, మల్లికార్జున్, డీఈలు, అకౌంట్స్, ఇంజనీర్స్, పి&జీ, ఆర్టిజన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com